# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు — తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

Cerculated by Hyderbad, Nalgonda, Nizambad, Warngall, Khammam, Rangareddy, Kamareddy, Medak, Adilabad,Manchiryal, KarimNagar

పబ్లిషర్: హైదరాబాద్ సంపుటి : 1 సంచిక : 23 మంగళవారం 03- 9-2024 పేజీలు : 4 వెల రూ.- 3



## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954






# వరదలతో రాష్ట్రంలో భారీ నష్టం

## వరదలపై కేంద్రానికి వివరించామని సిఎం రేవంత్ వెల్లడి

రూ. 5 వేల కోట్ల నష్టం జరిగిందని ప్రాథమిక అంచనా
సూర్యాపేటలో పంట నష్టం వివరాలపై ఆరా
సూర్యాపేటకు తక్షణ సాయం కింద 5కోట్లు
సూర్యాపేటలో వరదనష్టంపై సమీక్ష

మిగతా 2లో

సూర్యాపేట,సెప్టెంబర్ 2 **మనవెలుగు**

రాష్ట్రంలో రూ. 5 వేల కోట్ల నష్టం జరిగిందని ప్రాథమిక అంచనా వేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తక్షణమే కేంద్రం రూ. 2 వేల కోట్లు కేటాయించాలని కోరామని పేర్కొన్నారు. జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి ప్రధాన మోదీని ఆహ్వానించామని సీఎం చెప్పారు. ఖమ్మం జిల్లాకు వెళ్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. సూర్యాపేట జిల్లాలో కాసేపు ఆగారు. జిల్లాలో జరిగిన పంట, ఆస్తి నష్టం వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. నష్టానికి సంబంధించి ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. సాగర్ ఎడమకాలువ తెగడం వల్ల

### ప్రతీ కుటుంబానికి తక్షణమే రూ.10 వేల తక్షణసాయం

- ఇంటింటికి తిరిగి బాధితులకు నిత్యావసరాలు అందించాలి
- మంత్రులతో కలసి త ఖమ్మంలో సిఎం రేవంత్ పర్యటన





## రాజకీయాలకు ఇది సమయం కాదు

- బాధితులకు ప్రతి ఒక్కరూ అండగా ఉండాలి

-మంత్రి శ్రీధర్ బాబు పిలుపు

2లో



## వైఎస్ చిత్రపటానికి రేవంత్‌నివాళి

వివరాలు 2లో

# నేడు పలు జిల్లాలకు వర్ష హెచ్చరిక

## అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు సిఎస్ ఆదేశం

హైదరాబాద్,సెప్టెంబర్ 2 **మనవెలుగు**

రాష్ట్రంలోని దాదాపు 11 జిల్లాల్లో మంగళవారం భారీ వర్షాలుంటాయని వాతావరణశాఖ హెచ్చరించిందని, ఈ క్రమంలో ఆయా జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. రానున్న 24గంటల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరికలున్నాయన్నారు. ఆదిలాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కుమ్రంభీం ఆసిఫాబాద్, మెదక్, మేడ్చల్ మల్కాజ్‌గిరి,

- మిగతా 2లో పేజీలో





## తెలుగు రాష్ట్రాలకు వెంకయ్య సాయం

విపత్త తనను కలచివేసిందని వెల్లడి

ప్రధాని మోడీకి ఫోన్ చేసి వివరించానని వెల్లడి

వివరాలు 2లో

# వరదలతో 5,430 కోట్లు నష్టం జరిగింది

- ప్రజలు, ప్రభుత్వ ఆస్తులకు విపరీతంగా నష్టం
- వరద బాధితులకు తమ ప్రభుత్వం అండ
- రైతులకు ఎకరానికి రూ.10వేలు చొప్పున పరిహారం
- తోణ విపత్తు సాయం కోసం కేంద్రాన్ని అర్థించాం
- విపక్ష బిఆర్ఎస్ బురద రాజకీయాలు చేయడం సరికాదు
- కెటిఆర్ ట్విట్టర్ విమర్శలు సరికాదు
- ఖమ్మంలో పర్యటించి పరిస్థితిని సమీక్షిచిన సిఎం రేవంత్



వరద బాధితులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఖమ్మంలో వరద ప్రాంతాల్లో పర్యటించిన అనంతరం మంత్రులతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సంక్షోభ సమయంలో మంత్రులంతా ప్రజల వద్ద ఉండాలని, పరిస్థితుల్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు.

మిగతా 2లో

# ముందస్తు చర్యలు తీసుకోవడంలో విఫలం

ప్రజలను హెచ్చరించి ఉంటే ప్రాణనష్టం తప్పేది
పాలించే అర్హత కోల్పోయిన కాంగ్రెస్
మాజీమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు

సూర్యాపేట,సెప్టెంబర్ 2**మనవెలుగు**



మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలపై ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవడంలో విఫలం అయిందని మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి విమర్శలు చేశారు. వర్షాల వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అనారు. భారీ వర్షాలు కురుస్తున్న సవయంలో సీఎం రేవంత్ రెడ్డి నిన్న ఏం చేశారో ఎవరికి తెలియదని ఆరోపించారు. ఖమ్మంలో ప్రజలు వరదలో చిక్కి 9గంటలు సహాయం కోసం ఎదురు చూసినా ప్రభుత్వం నుంచి కనీస స్పందన ఎందుకు లేదని ప్రశ్నించారు. వరదల నుంచి ప్రజలను కాపాడటంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. హెలికాప్టర్ కోసం ఎదురు చూసినా రాలేదని ఓ మంత్రి నిస్సహాయత

- మిగతా 2లో పేజీలో

## నేడు పలు జిల్లాలకు వర్ష హెచ్చరిక

(మొదటి పేజి (తరువాయి)

నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సీఎస్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా జిల్లాల్లో వరద పరిస్థితులు, పునరావాసం, సహాయక చర్యలపై సమీక్షించారు. డీజీపీ జితేందర్, విపత్తుల నిర్వహణశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్విండ్ కుమార్, ÷ర్ సర్వీసుల డీజీ నాగిరెడ్డి, నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్ ఈ టెలీకాన్ఫరెన్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కలెక్టర్లు ముందస్తు ప్రణాళిక రూపొందించి.. ఆస్తి, ప్రాణనష్టం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికు గత నాలుగైదు రోజులుగా వానలుపడుతున్నాయని, రానున్న భారీ వర్షాలతో పరిస్థితులు తీవ్రంగా ఉండే అవకాశం ఉందన్నారు. పోలీస్, తదితరశాఖలతో పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్థానిక పరిస్థితుల దృష్ట్యా విద్యా సంస్థలకు సెలవు ప్రకటించే విషయం జిల్లా కలెక్టర్లే నిర్ణయం తీసుకోవాలన్నారు. స్వర్ణ, కడెం ప్రాజెక్టుల గేట్లను తెరవడంతో లోతట్లు ప్రాంతాల ప్రజలను సరక్షిత ప్రాంతాలకు తరలించాలని నిర్మల్ కలెక్టర్‌ను ఆదేశించారు. నిర్మల్ జిల్లాకు 31 సభ్యులు, నాలుగు బొట్లు ఉన్న ఎన్‌డీఆర్ఎఫ్ బృందాన్ని పంపుతున్నామని తెలిపారు.

## ముందస్తు చర్యలు తీసుకోవడంలో విఫలం

(మొదటి పేజి (తరువాయి)

వ్యక్తం చేశారన్నారు. ఇలాంటి ప్రభుత్వానికి పాలించే అర్హత ఉందా అని నిలదీశారు. భాధ్యత వహించి సంబంధిత మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఏపీ సీఎం చంద్రబాబుతో మాట్లాడిన మంత్రి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. తెలంగాణ సీఎం అందుబాటులో లేరా? అని నిలదీశారు. సీఎస్ అలెర్ట్‌ను చేయడంతో సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు కూడా ఇంటి నుంచి బయటకు రాకుండా ఉన్నారా అని అడిగారు. సీఎం, మంత్రులు ప్రధానికి ఫోన్ చేసి ఆర్మీ హెలికాప్టర్ కావాలని ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం నుంచి సరైన అప్రమత్తత ఉంటే ఇంత ప్రాణనష్టం జరిగేది కాదని తెలిపారు. ఒక సైంటిస్ట్‌ను కోల్పోయే వాళ్లం కాదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను ప్రకృతికి అప్పగించిందని విమర్శలు చేశారు. నిన్నటి మరణాలకు కారణం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమేనని విమర్శించారు. ప్రభుత్వం ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 25లక్షల సహాయం అందించాలని కోరారు.

## వరదలతో రూ.5,430 కోట్లు నష్టం జరిగింది



ఖమ్మం,సెప్టెంబర్ 2: పంట నష్టం వివరాలు సేకరిస్తున్నాం.. నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరానికి రూ.10వేలు చొప్పున పరిహారం ఇస్తాం. విపత్తులు వచ్చినప్పుడు సాయం చేసేందుకు రాష్ట్రంలోని 8 ప్రాంతాల్లో విపత్తు బృందాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇప్పటి వరకు వరదల వల్ల రాష్ట్రంలో 16 మంది మరణించారు. రూ.5,430 కోట్లు నష్టం జరిగిందని అన్నారు. ఇంతటి విపత్తు గతంలో ఎప్పుడూ జరగలేదని, ఖమ్మం విపరీతంగా నష్టపోయిందని అన్నారు. ప్రజల ఆస్తులతో పాటు, ప్రభుత్వ ఆస్తులను విపరతీంగా నష్టపోయామని అన్నారు. ఈ విపత్తును జాతీయ విప్తతుగా ప్రకటించాలని అన్నారు. విపత్త నిధి నుంచి సాయం అందించాలని కేంద్రాన్ని కోరామని అన్నారు. ఇకపోతే విపక్షనాయులు బురద రాజకీయాలు చేయడం సరికాదన్నారు. ప్రజల దగ్గరకు వెళ్లి సహాయక చర్యలు చేపట్టాలన్నారు. వరద బాధితులు సర్వం కోల్పోయారు. వారికి ఆహారం, తాగునీరు, ఔషధాలు అందిస్తున్నాం. ఎక్కడికక్కడ పునరావాస శిబిరాలు ఏర్పాటు చేశాం.ఈ వరదలను జాతీయ విపత్తుగా పరిగణించి నిధులు కేటాయించాలని కేంద్రాన్ని కోరామని సిఎం తెలిపారు. దెబ్బతిన్న రోడ్లు త్వరగా పునరుద్ధించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇలాంటి సమయంలో రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలి. కష్టాల్లో ఉన్న ప్రజల వద్దకు వెళ్లడం కేసీఆర్ బాధ్యత. ప్రజలకు కష్టం వస్తే ప్రభుత్వం కంటే ముందు ప్రతిపక్ష నేతలే వెళ్తారు. కేటీఆర్ ట్విటర్ ద్వారానే మాట్లాడతారు. కేటీఆర్ అమెరికాలో ఉండి.. ఇక్కడ మంత్రులు పట్టించుకోలేదని కేటీఆర్ ఎలా చెబుతారు? ప్రజలకు కష్టం వచ్చినా కేసీఆర్ స్పందించరు.. పలకరించరు. భారాస నేతల వైఖరి వల్ల ప్రజలు ఇంకా ఇబ్బంది పడుతున్నారు. వెంకయ్యనాయుడు ముందుకొచ్చి నైతిక మద్దతు ఇచ్చారు. విపత్తుల వేళ భారాస నేతలు ప్రజలకు చిల్లిగవ్వ ఇవ్వరు. వరద సమయంలో బురద రాజకీయాలు చేయడం సరికాదని మండిపడ్డారు.తెలంగాణలో మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. కుండపోతగా వానలు పడుతుండటంతో ఖమ్మం జిల్లాలోని మున్నేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. వర్షం ధాటికి పలు కాలనీలు జలమయం అయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం ఖమ్మం జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించి బాధితులను పరామర్శించారు.

## రాజకీయాలకు ఇది సమయం కాదు

హైదరాబాద్,సెప్టెంబర్ 2 భారీ వర్షాలకు సర్వస్వం కోల్పోయి రోడ్డున పడ్డ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం ఆయన వర్షాలకు నష్టపోయిన ప్రాంతాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అధికారులు సెలవులు రద్దు చేసుకొని క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. వర్షాలపై ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. వానలతో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలను ఆదుకుంటామని పేర్కొన్నారు. అలాగే అత్యవసరమైతే తప్పా బయటకు రావొద్దన్నారు. కాగా, భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకి రావొద్దని అధికారులు హెచ్చరించారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏ అవసరం వచ్చినా అధికారులకు ఫోన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాలపై అధికారులతో సమీక్షించినట్లు తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ఎనిమిది జిల్లాలపై తీవ్ర వర్ష ప్రభావం పడిందన్నారు. వర్షాలతో ఇప్పటివరకు 16 మంది మృతి చెందారన్న ఆయన.. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

# వరదలో రాష్ట్రంలో భారీ నష్టం

(మొదటి పేజి (తరువాయి)

జరిగిన పంట నష్టంపైన ముఖ్యమంత్రి ఆరా తీశారు. సూర్యాపేట జిల్లాలో 30 సెం.మీ. అతి భారీ వర్షం కురిసిందన్నారు. అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉన్నారని తెలిపారు. పంట, ఆస్తి నష్టం పైన అధికారులు ప్రాథమిక నివేదిక ఇచ్చారు. మంత్రులు, ప్రజాప్రతినిధులను క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచామన్నారు.
ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారని సీఎం పేర్కొన్నారు. ఖమ్మం, నల్లగొండ పరిస్థితి పైన ప్రధాని మోదీ, అమిత్ షా, రాహుల్ గాంధీకి వివరించి సాయం కోరినట్లు సీఎం తెలిపారు. వర్షాల కారణంగా చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం, పశువులు చనిపోతే రూ. 50 వేల సాయం, పంట నష్టం జరిగితే ప్రతి ఎకరానికి రూ. 10 వేల సాయం, ఇళ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని సీఎం ప్రకటించారు. సూర్యాపేట కలెక్టర్‌కు తక్షణ సాయంగా రూ. 5 కోట్లు కేటాయిస్తున్నట్లు సీఎం పేర్కొన్నారు. పాఠశాల సెలవులపైన జిల్లా కలెక్టర్లకు నిర్ణయాధికారం ఇచ్చామన్నారు. వరద బాధితులకు సాయం చేయడానికి ముందుకు వచ్చిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడికి ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాష్ట్రానికి నిధులు తీసుకువచ్చేందుకు పని చేయాలని, రాజకీయాలకు ఇది సమయం కాదు అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి.
కుండపోతగా పడుతున్న వానలతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమ త్తమైంది. సహాయక చర్యలను ముమ్మరం చేసింది. సహాయక చర్యల్లో సూర్యాపేట జిల్లాలో అత్యధికంగా 30 సెం మీ వర్షం కురిసిందని అన్నారు. జిల్లాలో ఇద్దరు దుర్మరణం చెందగా 21 చెరువులు కట్టలు తెగాయని తెలిపారు. సాగర్ ఎడమ కాలువకు గండి పడటంతో 15 గ్రామాలకు వరద పోటెత్తిందని అన్నారు. 450 మంది నిరాశ్రయులను పునరావాస కేంద్రాలకు తరలించామని చెప్పారు.వరద ఉధృతికి 7 పక్కా ఇళ్లు కూలిపోయాయని, 33 ఇళ్లు దెబ్బతిన్నాయని చెప్పారు. విపత్కర సమయంలో అధికారులు చక్కగా పనిచేశారని అన్నారు. నల్గొండ, సూర్యాపేట జిల్లాల పరిస్థితులపై సహాయం కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. జిల్లాలో 20 వేల ఎకరాల్లో వరి, పత్తి పంటలకు నష్టం వాటిల్లిందని చెప్పారు. ప్రతీ రైతుకు ఎకరాకు రూ. 10వేల చొప్పున పంట నష్ట పరిహారం అందజేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇళ్లు కూలిన నిరాశ్రయులకు ఇందిరమ్మ ఇళ్లు, పీఎం నివాస్ యోజన కింద ఇళ్లను కట్టిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. విపత్కర పరిస్థితుల్లో అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించడానికి సూర్యాపేట కలెక్టర్‌కు రూ. 5 కోట్ల నిధులు మంజూరు చేశామని తెలిపారు. వర్షం ఇబ్బందులపై అమెరికాలో ఒకాయన ట్విట్టర్‌లో.. ఇంకొకరు ఫామ్ హౌస్‌లో ఉండి మరొకరు బురద రాజకీయాలు చేయొద్దు అని హితవు పలికారు.
విపత్కర సమయంలో ప్రతి ఒక్కరూ సాయం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ కోసం 20మంది ఎమ్మెల్యేలను మాజీ మంత్రి కేటీఆర్ తీసుకొని పోయారని.... ప్రస్తుత పరిస్థితుల్లో వారిని ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్ మాదిరిగా రాష్ట్రంలో ఎస్డీఆర్ఎఫ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో బృందంలో 100 మంది ఉండేలా 8 బృందాలకు శిక్షణ ఇచ్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. మంత్రిఉత్తమ్ కుమార్ రెడ్డి, కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ కుటుంబానికి తక్షణమే రూ.10 వేల తక్షణసాయం

ఖమ్మం,సెప్టెంబర్ 2 వరదలకు నష్టపోయిన ప్రతీ కుటుంబానికి తక్షణమే రూ.10 వేల తక్షణ సాయం అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా వరద ప్రాంతాల్లో మంత్రులతో కలసి సిఎం రేంవత్ పర్యటించారు. భారీ వర్షాలకు అతాలకుతలం అయిన ఖమ్మం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటి స్తున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రులు పొంగులేటి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలి స్తున్నారు. పోలేపల్లిలో వరద బాధితులను పరామర్శిం చారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్..మున్నేరు వరద వందలాది కుటుంబాల్లో విషాదం నింపింద న్నారు. వరదలో నష్టపోయిన కుటుంబాలను ఆదుకుం టామన్నారు. ఇంటింటికి తిరిగి నిత్యవసర సరుకులు ఇవ్వాలని కలెక్టర్ ను ఆదేశించారు. అధికారులు ఇంటింటికి తిరిగి నష్టం అంచనా వేస్తారని చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలు బాధితులకు అండగా నిలవాలని సూచించారు సీఎం రేవంత్. రూ.650 కోట్లతో మున్నేరు వాగు రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపడ తామని చెప్పారు. ప్రాణ నష్టం వాటిల్లిన కుటుం బానికి రూ.5 లక్షలు ఇవ్వాలని కలెక్టర్లను ఆదేశిం చారు సీఎం. మిమ్మల్ని ఆదుకునేం దుకు ప్రభు త్వం కదిలివచ్చిందన్నారు. నష్టపోయిన బాధితులను సంపూర్ణంగా ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదన్నారు. కూసుమంచి మండలం నాయకన్ గూడెం దగ్గర వరద ఉధృతితో ఖమ్మం - సూర్యాపేట జాతీయ రహ దారిపై కొట్టుకపోయిన బ్రిడ్జిని సిఎం పరిశీలిం చారు.అలాగే పాలేరు రిజర్వాయర్ ను



పరిశీలించారు. రాత్రి సీఎం రేవంత్ ఖమ్మంలోనే బస చేయనున్నారు. భారీ వర్షాలకు ఉదయం పాలేరు బ్రిడ్జి తెగిపోయిన సంగతి తెలిసిందే. దీంతో ఏపీ తెలంగాణ మధ్య రాకపోకలు నిలిచిపో యాయి. మరో వైపు వరద ప్రభావిత మృతులకు ఎక్స్ గ్రేషియా 4 లక్షల నుంచి 5 లక్షలకు పెంచుతున్న ప్రకటించారు. వరదలకు ఇల్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భారీ వానలు, వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఖమ్మం జిల్లా కేంద్రం, మణగూరు జలదిగ్బంధంలో చిక్కుకు న్నాయి. శనివారం నుంచి కురుస్తున్న వర్షాలతో ఆదివారం ఖమ్మం నగరంలోని పలు కాలనీల్లోకి వరద నీరు చేరింది. మున్నేరును ఆనుకున్న లోతట్టు కాలనీలతో పాటు, లకారం చెరువును ఆనుకొని ఉన్న కాలనీల్లోకి కూడా వరద నీరు చేరింది. నగరంలోని కవిరాజ్ నాగర్, నయాబజార్, ప్రకాశ్ నగర్ చఎ÷-టా ప్రాంతాల్లో ఇండ్లలోకి నీళ్లు వచ్చాయి. నగరంలోని పలు కాలనీల నుంచి లకారం చెర్వులోకి వెళ్లే నాలాలను కబ్జా చేసి, నిర్మాణాలు చేపట్టడంతో వరద నీరంతా కాలనీల్లోకి చేరింది. ఇందిరానగర్, కోర్టు పరిసర ప్రాంతాలతో పాటు కవిరాజ్ నగర్ ప్రధానంగా ముంపునకు గురయ్యాయి. ఆదివారం జిల్లా మొత్తం కలిపి సాయంత్రం 6 గంటల వరకు 269.8 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. అత్యధికంగా బోనకల్ మండలంలో 43.8, చింతకానిలో 30.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఖమ్మం జిల్లాలో వరద బాధితుల కోసం మొత్తం 39 పునరావాస సహాయ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో 7,090 మంది ఆశ్రయం పొందుతున్నారు. వారికి ఉదయం టిఫిన్ తో పాటు భోజనం, ఇతర సౌకర్యాలను కల్పించినట్టు అధికారులు చెబుతున్నారు.

## తెలుగు రాష్ట్రాలకు వెంకయ్య సాయం

అమరావతి,సెప్టెంబర్ 2తెలుగు రాష్ట్ర÷-లో వరద కష్టాలపై భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు విచారం వ్యక్తం చేశారు. తనకు వచ్చే పెన్షన్ నుంచి రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సహాయ నిధికి భారీ విరాళం ప్రకటించారు. తన కుమారుడు, కుమార్తె తరపున కూడా విరాళం ప్రకటిం చారాయన. వ్యక్తిగతంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు రూ. 5 లక్షలు చొప్పున సహాయం ప్రకటించగా.. తన కుమారుడు, తరపున రూ.2.5 చొప్పున రెండు రాష్ట్రాలకు సహాయం ప్రకటించారు.ఇదే విషయమైన మీడియాతో మాట్లాడిన వెంకయ్య నాయుడు.. కుండ పోత వర్షాలు, ఉధృతమైన వరదలతో తెలుగు రాష్ట్రాల్లో వాటిల్లుతున్న నష్టం తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఫోన్ చేసి ప్రస్తుత పరిస్థితిని వివరించి, వెంటనే ఆదుకోవాలని విజ్ఞప్తి చేశానన్నారు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఇప్పటికే మాట్లాడానని, అక్కడి ప్రభుత్వాల యంత్రాంగాలతో, కేంద్ర అధికారులు టచ్‌లో ఉన్నారని ప్రధానమంత్రి చెప్పారన్నారు. రెండు రాష్ట్రాలకు తగిన సహాయ సహకారాలు అందజేస్తామని ప్రధానమంత్రి హామీ ఇచ్చారన్నారు. ఇక తన వంతు సహకారంగా తన వ్యక్తిగత పెన్షన్ నుంచి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 5 లక్షలు, తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 5 లక్షలు సహాయ చర్యల నిమిత్తం పంపించానని వెంకయ్య నాయుడు తెలిపారు. ఈ కష్టకాలంలో ఇబ్బందుల్లో ఉన్న వారిని ఆదుకోవడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని వెంకయ్య నాయుడు విజ్ఞప్తి చేశారు. యువత కూడా పెద్ద ఎత్తున ముందుకు వచ్చి సహాయక చర్యల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. అలాగే వెంకయ్య నాయుడు కుమారుడు ముప్పవరపు హర్షవర్ధన్ నిర్వహిస్తున్న ముప్పవరపు ఫౌండేషన్ తరపున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ 2.5 లక్షలు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ 2.5 లక్షలు అందజేశారు. ఆయన కూతురు దీపా వెంకట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వర్ణ భారత్ ట్రస్ట్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ 2.5 లక్షలు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ 2.5 లక్షలు అందజేశారు.

## వైఎస్ చిత్రపటానికి రేవంత్ నివాళి



హైదరాబాద్,సెప్టెంబర్ 2: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి ఆయనకు నివాళులు అర్పించారు. జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో వైఎస్సార్ చిత్రపటానికి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. ఈ మేరకు వైఎస్ఆర్ ఫొటోను ట్విట్టర్‌లో పోస్ట్ చేస్తూ సిఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'పేదల హృదయాల్లో తడి ఆరని సంక్షేమ సంతకం, తెలుగు ప్రజల మనసుల్లో అభిమానపు ప్రతిరూపం'
డాక్టర్ వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు నా ఘన నివాళి అని సిఎం రేవంత్ తెలియజేశారు. కాగా, ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం, దివంగత నేత వైఎస్ఆర్ 2009 సెప్టెంబర్ 2న ఆంధ్రప్రదేశ్ లో రచ్చబండ కార్యక్రమానికి వెళుతుండగా ప్రమాదం జరిగింది. నల్లమల్ల అడవిలో పావురాల గుట్ట వద్ద హెలికాప్టర్ కూలిపోవడంతో వైఎస్ మరణించిన విషయం తెలిసిందే.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
మంగళవారం 03 సెప్టెంబర్2024

# బెదిరింపులతో బలవంతపు వసూళ్లకు పాల్పడిన వ్యక్తి అరెస్టు




జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 02 :
బెదిరింపులతో బలవంతపు వసూళ్లకు పాల్పడిన వ్యక్తి అరెస్టు చేసినట్లు సిఐ సురేష్ బాబు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కోరుట్ల మండలంలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన సుందరగిరి లక్ష్మీనరసయ్య ( 40 ) అనే వ్యక్తి గత పది రోజుల నుండి కోరుట్ల పట్టణానికి చెందిన దాసరి రాజశేఖర్ కు వివిధ ఫోన్ నెంబర్ల ద్వారా ఫోన్ చేస్తూ నీవు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నావు కదా నాకు కోటి రూపాయలు ఇవ్వాలని ఫోన్ కాల్స్ చేస్తూ బెదిరిస్తూ చివరకు 10 లక్షలు ఇవ్వాలని లేదంటే నిన్ను చంపుతానని బెదిరింపు లకు గురి చేశాడు. గత నెల 31న రాజశేఖర్ కు చెందిన టీవీ సర్వీసింగ్ సెంటర్ కు తీసుకువెళ్లాడు. అక్కడికి వచ్చిన లక్ష్మీనర్సయ్య రాజశేఖర్ ను కత్తితో పొడిచి చంపుతానని తాను అడిగిన 10 లక్షలు రెండు రోజుల్లో సిద్ధం చేసుకోమని హెచ్చరించి వెళ్ళాడు. ఆదివారం సిఐ సురేష్ బాబు స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ తన సిబ్బందితో కలిసి లక్ష్మీ నరసయ్యను టివి సర్వీసింగ్ సెంటర్ వద్ద అదుపులోకి తీసుకోవడం జరిగింది అతని వద్ద నుండి ఒక సెల్ ఫోన్ ఒక కత్తి మరియు ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకొని లక్ష్మీ నర్సయ్యను పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితున్ని చాకచక్యంగా పట్టుకున్న సిబ్బందిని మెట్ పల్లి డిఎస్పి ఉమామహేశ్వరరావు అభినందించారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా మొక్కలను నాటిన నాయకులు



రాయదుర్గం (మన వెలుగు) సెప్టెంబర్ 02 : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా జనసేన పార్టీ సిద్ధాంతాలలో ఒకటైన పర్యావరణ పరిరక్షణ భాగంగా క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలను నాటాలని పవన్ కళ్యాణ్ సంకల్పం కావడంతో రాయదుర్గం నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో చెట్లు నాటే కార్యక్రమంతో పాటు ఇతర సేవా కార్యక్రమాలు చేపట్టిన జనసేన పార్టీ శ్రేణులు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు మరియు జనసేన పార్టీ ఇంచార్జ్ మంజునాథ్ గౌడ పాల్గొన్నారు. కస్తూరిబా బాలికల పాఠశాలలో మొక్కలు నాటి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ పుస్తకాలు పెన్నులను అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ సాగర్ కు పోటెత్తిన వరద నీరు



నిజామాబాద్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 02 :
ఉత్తర తెలంగాణ వర ప్రదాయిని శ్రీరాం సాగర్ ప్రాజెక్టు కు వరద పోటెత్తింది. రెండు రోజులగా కురుస్తున్న వర్షాలతో గోదావరి పరవళ్లు తొక్కుతోంది. మంజీర నది పై గల శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టుకి భారీగా ఇన్ ఫ్లో వస్తుండడంతో అధికారులు 40 వరద గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో దిగువకు గోదావరి ఉరకలేస్తోంది. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 2లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తుండడంతో 40 వరద గేట్ల ద్వారా లక్ష 90వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతు న్నారు. కాకతీయ ప్రధాన కాలువ ద్వారా 3వేల క్యూసెక్కులు, ఎస్కేప్ గేట్ల ద్వారా 5వేల క్యూసెక్కుల నీరు విడుదల చేస్తు న్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 75 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో చూడడానికి పర్యాటకులు తరలి వస్తున్నారు. మరోవైపు మంజీర నదిలో సైతం వరద ఉధృ తంగా ప్రవహిస్తోంది.

# డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేత



రాయదుర్గం (మన వెలుగు) సెప్టెంబర్ 02 :
అధిక ధరలను నియంత్రించాలనీ మండలం డిప్యూటీ తాసిల్దార్ రఘుకు సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ కార్యవర్గ సభ్యులు నాగార్జున మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం2014 లో అధికారంలో వచ్చినప్పటి నుండి నేటి వరకు కూడా నిత్యావసర వస్తువుల ధరలు ఆహార వస్తువుల ధరలు ఎరువులు. విత్తనాలు ఇతరముడి సరుకులు అనేక రకాలుగా ధరలు పెంచి ప్రజానీకం పై భారం వేస్తున్న కేంద్ర ప్రభుత్వం పది సంవత్సరాల క్రితం అధికారంలోకి వచ్చిన కేంద్ర బిజెపి ప్రభుత్వం మూడవ సారి కూడా ఎన్డిఏ కూటమిగా అధికారం లోకి వచ్చింది

అధికారంలో వచ్చి దాదాపు 3 నెలలు కావస్తోం ది దాదాపు అన్ని రకాలుగా ధరల పెరుగుదల నియంత్రించ డంలో పూర్తిగా వైఫల్యం చెందింది ఒకపక్క కరువు పనులు ఉపాధి పనుల లేక ప్రజలు అయోమయం మవుతున్నారు నాడువంటగ్యాస్ 400 రూపాయలు ఉండగా నేడు 950 రూపాయలకు పెరిగింది నాడు లీటర్ పెట్రోల్ 60 రూపా యలు ఉండగా నేడు 110 రూపాయలకు చేరింది అదేవిధం గా డీజిల్ నూరు రూపాయలకు చేరింది నిత్యవసర వస్తువుల ధరలు దాదాపు 200% పెరిగాయి కిలో బియ్యం 70 రూపా యలు కందిపప్పు 210 రూపాయలు వేరుశనగ నూనె 2020 రూపాయలకు చేరడం బాధాకరం. ఇక కాయగూరలు చెప్పా ల్సిన పనిలేదు.ధరల పెరుగుదల వల్ల సామాన్య మధ్యతరగ తి కూలి చేసుకొని జీవనం సాగించే పేదల బతుకులపై పెనుభారాలు పడి ప్రజానికం ఆందోళన చెందుతున్నారు. నిరుద్యోగ సమస్య.పనులు లేక గత్యంతరం లేక తప్పని పరిస్థితులలో ఇతర రాష్ట్రాలకు వలసలు. ఒకపక్క అధికంగా పెరిగిన విద్యుత్ చార్జీలు. ఈ భారాలతో ప్రజానీకం ఇబ్బంది పడుతున్నారు. అంతేకాకుండా చౌక దుకాణాల్లో ఇవ్వవ లసిన 14 రకాల నిత్యావసర వస్తువులు ను పంపిణీ చేయ డం లేదు. ఒకటి. రెండు సరుకు లు ఇచ్చి సరి పెట్టుకుంటు న్నారు. ఇక అసలు విషయానికొస్తే తెల్ల రేషన్ కార్డులు చాలా సంవత్సరాల నుండి మంజూరు చేయకపోవడం తో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు జనాభా గణన జరగలేదని సాకుతో కొత్తగా రేషన్ కార్డులు ఇచ్చేందుకు ప్రభుత్వంలో ఆసక్తి చూపడం లేదు పేద నిరుపేద సామాన్య మధ్యతరగతి ప్రజానీకం పై దృష్టి సారించి పెంచిన అధిక ధరలను వెంటనే నియంత్రించి ఆదుకోవాలని కోరుతు పలు డిమాండ్లతో రాయదుర్గం డిప్యూటీ తహసీల్దార్ రఘుకు వినతి పత్రం అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ పట్టణ కార్యదర్శి కొట్రెష్ సీపీఐ తాలూకా సహాయక కార్యదర్శి గురుస్వామి ఏపీ రైతు సంఘం తాలూకా కార్యదర్శి తిప్పేస్వామి సీపీఐ మండల కార్యదర్శి దుర్గన్న ఎన్ఎఫ్ఐడబ్ల్యు మహిళా సమైక్య తాలూకా కార్యదర్శి పార్వతి సీపీఐ నాయకులు తేజ దినకర్ వినయ్ మాధవ్ బద్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి


## అధికారులకు కలెక్టర్ ఆదేశం



భద్రాద్రి కొత్తగూడెం (మన వెలుగు) సెప్టెంబర్ 02 : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించా రు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు ఇలా ఉన్నాయి. జూలూరుపాడు మండలం మాచినపేట గ్రామానికి చెందిన బి.ప్రవీణ్ అమ్మానాన్నను చిన్నప్పుడే పోగొట్టుకున్నందున ఇంటర్ వరకు చదువుకున్న తనకు ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. అట్టి దరఖాస్తును పరిశీలించి జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కు ఎండార్స్ చేశారు. రుద్రంపూర్ కు చెందిన జోగు చంద్రావతి వికే 7 వల్ల తమ ఇల్లు కూల్చివే శారని 100 గజాల స్థలం ఇచ్చారని ఇల్లు కట్టుకునేందుకు ఇందిరమ్మ ఇల్లు పథకంలో అవకాశం కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ హౌసింగ్ శాఖకు ఎండార్స్ చేశారు. పాల్వంచ నవభారత్ పాఠశాల గాంధీ నగర్ ఏరియా చెందిన విద్యార్థులు స్థానికు లు తమ ఏరియాలో కోతులు బెడద అధికంగా ఉందని వీటి విషయంలో తాము ఇబ్బందులు పడుతున్నామని వినతి పత్రం అందజేయగా దరఖాస్తును పరిశీలించి సంబంధిత మున్సిపల్ శాఖ అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీఆర్డీఓ విద్యా చందన,వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ పటేల్



భద్రాద్రి కొత్తగూడెం ( మన వెలుగు ) సెప్టెంబర్ 02 : గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సోమవారం ఐడిఓసీ కార్యాలయంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, అగ్నిమాపక, విద్యుత్, మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకావాలని అన్నారు. అన్ని గణేష్ మండపాలను తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు, వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ముందస్తుగా గణేష్ మండలి నిర్వాహకులు పూర్తి వివరాలు అందించాలని ఇది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, మండల స్థాయిలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు మొదటి రోజు నుండి నిమజ్జనం వరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రశాంత వాతావరణంలో అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా నిర్వహించాలని చెప్పారు. మండపాలకు విద్యుత్ ఏర్పాటుకు తప్పని సరిగా విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని చెప్పారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలుపై విద్యుత్ అధికారులు మండపాల్లో ఆడిట్ నిర్వహించాలని చెప్పారు. విద్యుత్ తీగలకు తగల కుండా ఎత్తు తక్కువ ఉండే విగ్రహాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. మండపాల్లో మైక్ ఏర్పాటుకు పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని చెప్పారు. మన జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి నిమజ్జనానికి విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్నందున యంత్రాంగం సూచించిన ప్రాంతాల్లో మాత్రమే అత్యంత భద్రత మధ్య నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళికరూపొం దించుకోవాలని, గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని చెప్పారు. నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు

. వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణాశాఖ అధికారి నుండి ధ్రువీకరణ తీసుకోవాలని చెప్పారు. ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన మేర బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లుచేయాలని కలెక్టర్ సూచించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తిపాటలు మాత్రమే వినిపించాలని, మతాలు, వర్గాల మనోభావాలను గౌరవించాలని చెప్పారు. అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా ఎలాంటి రెచ్చగొట్టే అంశాల జోలికి వెళ్లవద్దని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా క్రేన్లు వినియోగించాలని, గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని చెప్పారు. భక్తులకు అందించే స్వామి వారి ప్రసాదాలకు ప్లాస్టిక్ వస్తువులు వినియోగించొద్దని పర్యావరణ పరిరక్షణకు సహక రించాలని చెప్పారు. వ్యర్థాలు వేసేందుకు డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు

పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలని, రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసే విగ్రహాలు పర్యావణానికి హాని కలిగిస్తాయన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో ఉచిత మట్టిగణపతులు పంపిణీ చేయనున్నామని, ప్రజలు మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ స%శీ%క్వర్ అదనపు కలెక్టర్ వేణుగోపాల్,డిపిఓ చంద్రమౌళి, డీఎంహెచ్ఓ భాస్కర్ నాయక్, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, కొత్తగూడెం, భద్రాచలం ఆర్డీవోలు మధు, దామోదర్ రావు, భద్రాచలం ఆలయ ఈఓ, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
మంగళవారం 03 సెప్టెంబర్2024

# ప్రజలు అధైర్యపడొద్దు...

## నష్టనివారణ చర్యలు ప్రారంభించాం







- రోడ్లు, విద్యుత్ పునరద్ధరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి
- పంట నష్టపై సత్వరమే సర్వేచేపట్టి రైతులను ఆదుకుంటాం
- ముంపు సమస్యలకు శాశ్వత పరిష్కార చర్యలు చేపడతాం
- జరిగిన నష్టంపై అధికారులు నివేదికలు సిద్ధం చేసి అందించాలి
- అధికారయంత్రాంగం ముంపు ప్రాంతాలకు పరిమితం కావాలి
- ప్రభుత్వ అధికారులతో పాల్వంచ రూరల్ గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే

భద్రాద్రి కొత్తగూడెం (మన వెలుగు) 02 :
భారీ వర్షాలకు ముంపుగురై ఇబ్బందులు పడుతున్న గ్రామీణ ప్రజలు అధైర్యపడొద్దని యుద్ధ ప్రాతిపదికన నష్టనివారణ చర్యలు చేపట్టామని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచ మండల పరిధిలో వర్షాలు, వరదలకు ముంపుకు గురైన ఉల్వనూరు, మందెర కలపాడు, మల్లారం, కిన్నెరసాని, రాళ్ళవాగు, యానంబైలు ప్రాంతాలను సోమవారం కూనంనేని సందర్శించారు. మండల తహశీల్దార్, ఎంపిడీవో, నీటిపారుదల, వ్యవసాయ, అటవీశాఖ, విద్యుత్, రోడ్లు భవనాల శాఖ అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. మందెరకలపాడు వంతెనకు గండి ఏర్పడటంతో సుమారు ఏడువూర్లకు రాకపోకలు స్తంభించడంతో స్పందించిన కూనంనేని అధికారులను ఆదేశించడంతో యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టి రాకపోకలను పునరుద్ధరించారు. వరద ఉదృతితో నీరు చేరి ఇబ్బందులు పడుతున్న కుటుంబాలను పరామర్శించి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. బాదితులకు పరిహారం చెల్లించేవిధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. గ్రామాలను సందర్శించిన సందర్భంలో దెబ్బతిన్న రోడ్లను విద్యుత్ లైన్లను తక్షణమే పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. వరదతాకిడికి దెబ్బతిన్న పంటలను పరిశీలిం చారు. ముందస్తు సమాచారం అందించినప్పటికి గ్రామీల సందర్శనకు గైర్జనరైన వ్యవసాయ శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ.. రోడ్లు, విద్యుత్ పునరుద్ధరణపనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని పంటల నష్టంపై వ్యవసాయ అధికారులు తక్షణమే సర్వేచేపట్టి నివేదికను ప్రభుత్వానికి అందించాలని ఆదేశించినట్లు తెలిపారు. పాల్వంచ రూరల్లో జరిగిన ముంపు పరిస్థితులను గుణపాఠంగా తీసుకొని భవిష్యత్తులో ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మరో రెండు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తుంటంతో అధికారులు క్షేత్రస్థాయి సమీక్షలో ఉండాలని కార్యాలయాలకు పరిమితమై ప్రజలను ఇబ్బందుల్లోకి నెట్టివేయవద్దని సూచించారు. పర్యటనలో కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా, జిల్లా నాయకులు ముత్యాల విశ్వనాధం, వి.పూర్ణచంద్రరావు, ఏ. సాయిబాబు, బండి నాగేశ్వరరావు, రాహుల్, నాగరాజు, మన్నెం వెంకన్న, ఆదినారాయణ, అన్నారపు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు నాగసీతారాములు, బరపటి వాసుదేవ రావు, ఎర్రంశెట్టి ముత్తయ్య, తహశీల్దార్ వివేక్, ఎంపిడీవో కె. విజయభాస్కర్, ఎంపీవో బి.నారాయణ, ఇరిగేషన్ శాఖ అధికారి దేవదాస్, చంద్రశేఖర్, రాథోడ్, విద్యుత్ శాఖ డీఈ నందయ్య, ఏఈ రవీందర్, పిఆర్డీఈ రామకృష్ణ, ఆర్అండ్ అధికారి డి.నాగేశ్వర్రావు, రూరల్ ఎస్ఐ సురేష్, అటవీశాఖ అధికారి కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## గోదావరి పరివాహక ప్రాంతాలను సందర్శించిన కలెక్టర్, జిల్లా ఎస్పీ



మెట్ పల్లి ( మన వెలుగు ) సెప్టెంబర్ 02 :
జగిత్యాల జిల్లా మెట్ పల్లి డివిజన్ పరిధిలోని ఇబ్రహీంపట్నం మండలంలోని గోదావరి పరివాహక ప్రాంతాలైన ఎర్దండి, మూలరాంపూర్, సోమవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో పాటు జిల్లా ఏస్పీ అశోక్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే బయటకు రావద్దని, అత్యవసరమైతే డయల్100 కు ఫోన్ చేసి తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన అదనపు ఎస్పీ భీమ్ రావును అభినందించిన ఎస్పీ



జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 02 :
గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో భారత ప్రధాని జిల్లా పర్యటనలో సందర్భంగా భద్రతాపరంగా నిర్వహించిన డ్యూటీలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు అదనపు ఎస్పీ ఏఆర్ భీమ్ రావుకు రాష్ట్ర డీజీపీ కామండేషన్ లెటర్ ను ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ సోమవారం అభినందించి కామండేషన్ సర్టిఫికెట్ ను అందజేసి అభినందించారు. ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ మరిన్ని రివార్డులు, అవార్డులు సాధించాలని సమర్థవంతమైన సేవలు ద్వారా పోలీసులకు గుర్తింపు లభిస్తుందని ఎస్పీ అన్నారు.

## ఘనంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుక



మెట్ పల్లి ( మన వెలుగు ) సెప్టెంబర్ : 02ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోరుట్ల నియోజకవర్గం లోని జనసేన పార్టీ వ్యవస్థాపకులు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించడం జరిగింది. వొడ్నాల రామారావు ఆధ్వర్యంలో గండి హనుమా న్ టెంపుల్ లో పవన్ కళ్యాణ్ పేరున అర్చన చేసిన అక్కడి నుండి బైకు ర్యాలీగా ఊరేగింపు తీసి మోహన్ రావుపేట వరకు వెళ్లి వచ్చి కోరుట్లలోని జన సేన పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణుల మధ్యన ఘనంగా కేకు కట్ చేసి జన్మదిన వేడుకను నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పా టు చేశారు. వృద్ధాశ్రమంలోని వెళ్లి వారికి నెలసరి సరిపడా సరుకులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయి కృష్ణ విజయ్ అభినవ్ అనిల్ రాకేష్ రంజిత్ శశి సురేష్ శివ అబ్బా రి ఆనంద్ రాజు గౌడ్ నేరెళ్ల రమేష్ మేకల రాజలింగం జనసే న కార్యకర్తలు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## గోదారి ముంపు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం (మన వెలుగు) సెప్టెంబర్ 02 : రాబోయే రెండు రోజుల్లో ఎగువ నుంచి వచ్చే వరద ఉధృతితో భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం పెరిగే అవకాశం ఉంటుందని దీన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు ప్రజలు 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితీష్ పాటిల్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రధానంగా అశ్వాపురం, భద్రాచలం, బూర్గంపాడు, చర్ల, దుమ్ముగూడెం, మణుగూరు, పినపాక మండలాల పరిధిలోని లోతట్టు గ్రామాలకు చెందిన ప్రజలు నిరంతరం గోదావరి ఉధృతిని గమనించాలని సూచించారు. అధికారులు ఈ గ్రామాల విషయంలో వెంటనే స్పందిస్తూ ప్రజలకు అందుబా టులో ఉంటూ తగిన జాగ్రత్త చర్యలను ఎప్పటికప్పుడు చేపట్టాలని ఆదేశించారు. ముంపు ప్రాంత గ్రామాల విషయం లో తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలను వెంటనే చేపట్టా లన్నారు. అవసరమైన రెస్క్ టీములు, మర బోట్లు సమ కూర్చుకోవాలన్నారు. ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. అత్యవసరమైతే వెంటనే పున రావాస కేంద్రాలకు తరలించే విధంగా వాహనాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. అటు పునరావాస కేంద్రాల్లోనూ ప్రజలకు అవసరమైన నిత్య అవసరాలను సమకూర్చుకో వాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# చట్టం అందరికీ సమానంగా ఉండాలి

**- అక్రమ నిర్మాణాలపై కలెక్టర్ కు పిర్యాదు - బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్**




భద్రాద్రి కొత్తగూడెం (మన వెలుగు) సెప్టెంబర్ 02 :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవా లని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వ కేట్ యెర్రా కామేష్ సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ కు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా కామేష్ మాట్లాడుతూ సామాన్యులకు ఒక చట్టం డబ్బున్న బడాబాబులకు ఒక చట్టం అనేలా మున్సిపల్ అధికారుల వ్యవహారశైలి ఉందని పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా 30వ వార్డు మధురబస్తీలో అనుమ తులు లేకుండా అక్రమ సెల్లార్ నిర్మాణం చేస్తు న్నా అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడు తున్నా అధికారులు నోటీసులతో చేతులు దులుపు కుని అటువైపు కన్నెత్తి చూడటం లేదని ఆరోపిం చారు. స్థల యజమాని రాజకీయ అండదండలు ఉన్నాయనే ధీమాతో జాతీయ రహదారిపై ఇసుక కంకర ఐరన్ రాడ్డులను రహదా రిపై వేసినా అధికారాలు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నా రని ఇది సరైంది కాదన్నారు.

ఇండ్ల ముందు పూల కుండీలు పెట్టుకుంటే నోటీసులు ఇచ్చి కుండీలను తీసుకొని వెళ్ళిన మున్సిపల్ అధికారులు బస్టాండ్ వద్ద సెయింట్ మేరీస్ స్కూల్ ఎదురుగా శాంతన్ బాబు కంటి ఆసుపత్రి పక్కన జరుగుతున్న అక్రమ నిర్మాణాల జోలికి ఎందుకు పోవడం లేదని ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై అధికారుల వ్యవహారశైలిపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గంధం మల్లి కార్జున రావు, సుజాత, లత, మురళి తదితరులు పాల్గొన్నా రు.

# అధికారులు అప్రమత్తంగా ఉండండి

**- యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టండి - భారీ వర్షాలపై కలెక్టర్లకు లేఖ రాసిన ఎంపీ అర్వింద్**

జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 02 :
జిల్లాలో గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలపై నిజామాబాద్ మరియు జగిత్యాల జిల్లాల కలెక్టర్లకు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి లేఖ రాసారు. లేఖలో జిల్లాలో ఇప్పటికే పనిచోట్ల రోడ్లు తెగిపోయి రాకపోకలకు అంతరాయం కలుగుతుందని, మరో రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, రెవెన్యూ, పంచాయ తీరాజ్, మున్సిపల్ ఆర్ అండ్ బి, పోలీస్, విద్యుత్ మరియు ఆరోగ్య శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని, ఎక్కడ కూడా ప్రాణ నష్టం జరగకుండా తగు చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా 26 గేట్లు తెరిచి నందున మత్సకారులు, జాలర్లను అప్రమత్తం చేయాలని, నిరాశ్రయులైన లోతట్టు ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రాలకు తరలించి, వారికి కనీస సౌకర్యాలు అందజే యాలని కోరారు. మరోవైపు ప్రజ లంతా కూడా జాగ్రత్తగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయట తిరగవద్దని ఆయన కోరారు.వ్యవసాయ మోటర్ల వద్ద రైతులుజాగ్రత్తగా ఉండాలని, గోదావరి పరివాహక గ్రామాల మత్స కారులు, జాలర్లు చేపల వేటకు వెళ్లకుండా ఉండా లని, ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే భారతీయ జనతా పార్టీ శ్రేణులు సహా యక చర్యల్లో పాల్గొనాలని ఆయన కోరారు.



అర్వింద్ ధర్మపురి
अरविंद धर्मापुरी
ARVIND DHARMAPURI

सत्यमेव जयते

MEMBER OF PARLIAMENT
(Nizamabad, Telangana)
MEMBER:
• Consultative Committee
Ministry of Cooperation
• Standing Committee
Ministry of Commerce & Industry
• Spices Board
• Tobacco Board

తేది : 02/09/2024

శ్రీయుత గౌరవనీయులైన జిల్లా కలెక్టర్,
జగిత్యాల గారికి,

ఆర్యా

విషయం :: జిల్లాలో భారీ వర్షాల కారణంగా తగు చర్యలు చేపట్టడం గురించి,

పై విషయానుసారంగా తమరికి తెలియజేయునది ఏమనగా గత రెండు రోజులుగా జిల్లాలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న సంగతి తమరికి తెలిసిందే. ఈ భారీ వర్షాల కారణంగా ఇప్పటికే జిల్లాలో పలుచోట్ల రోడ్లు తెగి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నది. అంతేకాకుండా జిల్లాలో చాలా చోట్ల చెరువులు నిండి అలుగులు పారుతున్నవి. మరో రెండు,మూడు రోజులు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపినందున, ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో రెవెన్యూ, పంచాయతీ రాజ్, మున్సిపల్, ఆర్ అండ్ బి, పోలీసు, విద్యుత్ మరియు ఆరోగ్యశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి,యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని, జిల్లాలో ఎక్కడా కూడా ప్రాణనష్టం వాటిల్లకుండా తగు చర్యలు చేపట్టాలని తమరిని కోరుతున్నాను.

అదేవిధంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా 40 గేట్లు తెరిచిన సందర్భంగా లోతట్టు ప్రాంతాల ప్రజలను, ముఖ్యంగా మత్స్యకారులను జాలర్లను అప్రమత్తం చేయవలసిందిగా, అంతేగాకుండా జిల్లాలో నిరాశ్రయులైన ప్రజలకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి వారికి కనీస సౌకర్యాలు అందజేసేలా తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

ధన్యవాదములు

భవదీయ

(అర్వింద్ ధర్మపురి)

Hyderabad Office:
164/A, MLA Colony,
Road No. 12, Banjara Hills,
Hyderabad - 500034, Telangana.

@franklyarvind - Facebook
@Arvindharmapuri - Twitter
@arvinddharmapuribjp - Instagram
arvinddharmapuribjp - YouTube

Contact:
Call: (+91) 98488 99999
WhatsApp: (+91) 91009 24777
Email: arvind.dharmapuri@gmail.com